


కటిక బీదవాని ఆశలా కిరసనాయిలు దీపం మసక మసగ్గా వెలుగుతున్నది గూటిలో. ఈత చాపమీద తెల్లటి దుప్పట్లు పరిచి నేనూ, రావూ చెరొక సిగరెట్టు ముట్టించుకొని సుళ్ళు సుళ్ళుగా ఇంటి చూరువైపు పొగలు వదులుతూ పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ కూర్చున్నాము.

ఎంతసేపూ మా చదువు సంధ్యలను, నానా రకాల స్నేహితులను నెమరువేసుకుంటూ—సతి, సరోజ, పుష్ప, విజయ పెళ్ళిళ్ళు చేసుకొని తమ తమ సంసారపు బతుకుల్లో ఎంత ఎత్తుకు పెరిగి పోయారో అనుకునేవరకూ సాగి, మాకు తెలీకుండానే జీవితపు లోతుల్లోకి దిగిపోతున్నాము.

రావు తన ఉద్యోగంలోని సాధకబాధకాలు, అనుభవాలు ఏకరువు పెడితే, నా కాలేజీ జీవితంలోని స్మృతులను, అనుభూతులను వాడికి ఒప్పజెప్పుతున్నాను.

సృష్టిలో అతి సుకుమారమూ, బలహీనమూ అయిన స్త్రీ జీవితంలోని విచిత్ర దశలకు, ఆమె

చుట్టూ అల్లుకున్న అనుపమానమైన లయత్వానికి ముగ్ధులమై యువక హృదయాలను నీరసంతో నింపుకున్నాము.

ఈ నాలుగు సంవత్సరాలలో రావు తన మాటలో, నడకలో నా ఊహ కందకుండా మారిపోయాడు. ఎందుకు ఆలోచిస్తాడో, ఏమి ఆలోచిస్తాడో తెలియదు. అప్పుడే మౌనం, అప్పుడే వేజం.

కొద్ది క్షణాలు నిశ్శబ్దంలో మునిగిన కాలాన్ని భంగపరుస్తూ, "భాస్కర్, నీ పాట వినక చాలా నాళ్ళయింది. ఒక్క పాట ఏదైనా త్వరగా, కమ్మగా పాడేసెయ్యరా. నిద్రాదేవి పూజకు ఆలస్యమవుతోంది మరి" అని జాలిగా అడిగిన వాడి మాటలను కాదనలేకపోయాను. ఆ కళ రావు ముఖంలోనే ఉంది. అతని అమాయకమైన చూపుల కథ ఆలోచించకుండానే 'నీవు' అని తను వ్రాసిన పాటనే ఎత్తుకొన్నాను, గొంతు సవరించుకొని.

"నీవు నడచిన బాట, ఒక పూల తోట
నీవు పలికిన మాట, ఒక తేనె పాట.
నీవు వలచిన సొగు, నా కవిత పొంగు
నీవు కోరనినాడు, నా బ్రతుకు బీడు"

అని పాడుతూ గమనిస్తూనే ఉన్నాను. ఆ గేయం లోని ఒక్కొక్క చరణం వాడి ముఖంలో ఒక్కొక్క కొత్త కదలికను కలిగించింది. ఎక్కడో చెవులుపెట్టి, పరధ్యానంగా వింటూ నాకేసి చూడకుండానే, "ఆ పాట పాడకురా" అన్నాడు భారంగా.

నాకేమీ అర్థంకాక గొంతులో జీర వచ్చిందేమోనని, "ఏరా! బాగా పాడటంలేదా?" అన్నాను, దీనంగా ముఖంపెట్టి.

రావు అదేం కాదన్నట్టు తల అడ్డంగా తిప్పి, "పాడకు మన్నాను—పాడకు. అంతే" అని కాస్సేపాగి, "భాస్కర్, నిన్ను అనవసరంగా నొప్పించాను" అని మళ్ళీ మౌనంలోకి వెళ్ళిపోయాడు, హృదయంలో ఏదో దావాగ్నిని దాచుకుంటూ.

రావు ప్రవర్తన చూసి నా మనస్సు చివుక్కుమంది.

ఈనాడు అతని నవ్వులో చిలిపితనంలేదు. కళ్ళలో తీయని కాంక్షలూ, వాంఛలూ లేవు. నడకలో పరుగు, మాటల్లో చురుకుదనం లేవు. రావు బ్రతుకు వనంలో సంధ్య పొడలేస్తున్నా, నిర్మల ఉదయకాంతులు ప్రసరించలేదా—అనుకున్నాను.

మా కాలేజీ ఫస్ట్ టెరమ్ సెలవులు ఇస్తే, రావు [illegible] వ్రాసిన [illegible] అతను ఇంటి వంతులు ఉద్యోగం వెలగబెడుతున్న కుగ్రామంలో గాలివడగాలా, నక్షత్రంలా తెగివచ్చాను కొన్ని సంవత్సరాల తర్వాత.

హైదరాబాదు నగరంలో ఒకే బడికిపోయి, ఒకే బల్లమీద, ఒకే మాటగా, ఒకే జంటగా, ఒకే ప్రాణంలా, ఒకే శరీరంలా మెలిగి హెచ్. ఎస్. సి. పరీక్షకు కట్టాము. నేను మామూలు క్లాసులో పాసయితే వాడు తప్పాడు. తను పరీక్షలో తప్పడం తప్పదని వాడు చెప్పినట్లే జరిగింది. కారణం—

ఆశలకు ఆశయాలకు అంతు ఉండదు. సఫలం చేసుకొనడానికి మార్గమూ ఉండదు. అలా అని అర్థం చేసుకొనే శక్తిఉన్నా అందుకు ఒక జీవితకాలం చాలదు. అనుమానాలకు కూడా మనసులో తావు ఇస్తే సుఖశాంతులకు దూరమై బ్రతుకు దుఃఖమయం అవుతుంది.

అదొక పిచ్చి. నగరంలో ఏ సభ జరిగినా అక్కడ వాడు హాజరు. కవితాలోచన, సాధన, గ్రంథాలు చదవడం, వివర్శలు వ్రాసుకోవడం రావుకు ఆ రోజుల్లో పెద్ద హాబీగా ఉండేది.

'నే నొక మహా రచయితను తప్పకుండా అవుతాను' అనే రావు ఆత్మ విశ్వాసానికి మా మిత్ర మండలి ఏదో ఒక విధంగా దోహదం చేయాలనే సంకల్పించుకొంది.

'కవిత్వంకోసం నా జీవితం ధారపోస్తాను. అందుకే బ్రతుకుతా'నసే రావు తను వ్రాసిన పాటనే వినలేకపోయినందుకు ఎంతో చింతించాను.

నా ఆలోచన నిశ్శేషంగానే ఉండిపోయింది. మౌనంగా ఆ పక్కనే ఉన్న వినోబాగారి అనువాద గీతా ప్రవచనాలు నాలుగు పుటలు తిప్పి దీపం చిన్నదిగా చేసి, "నా మనస్సేం బాగుండలేదు. మీ ఇంటిదగ్గర ఈపాటికి మంచి నిద్రలో ఉండేవాడివేమో? పడుకోరా" అని ముక్తసరిగా చెప్పి దుప్పటి కాళ్ళవరకు తన్నుకొని నిద్రకు ఉపక్రమించాడు రావు, నేను అతిథినని కూడా మరిచి.

సరే, నా కెప్పుడు నిద్ర పట్టిందో ఏమో తెలియదుగానీ, దేవుని మండపంలోని గంట తాడు తెగి కిందపడ్డట్టు గోడలు దద్దరిల్లే శబ్దంతో వణుకుతున్న కంచు కంఠంతో భయంకరంగా "రేఖా" అని వినిపించిన అరుపుతో దిగ్గున మేల్కొని చూశాను. ఆశ్చర్యం! రావు ఎప్పటిలాగే, దుప్పటి కప్పుకొని ముడుచుకు పడుకున్నాడు. నా గుండె బిక్కు బిక్కు మంటున్నది. ఒంటిగంట దాటింది.

"రావూ! రావూ!" అంటూ వాడి వడుంమీద చేయి వేశాను. గజగజ వణుకుతూ దుప్పట్లో కూరుకుపోతున్నాడు తప్ప లేవటంలేదు. గూటిలో దీపం ఎప్పు డారిపోయిందో ఏమో—గదినిండా చీకటి క్రూరంగా రాజ్యం చేస్తూంది.

నా ఒళ్ళు రోమాంచితమై, లోపలనుంచి భయం ఉబికి వస్తున్నది. అయినా సర్దుకొని— "ఏరా! కలవరించావా?" అనడం పూర్తి కానే లేదు—పసిపిల్లాడిలా, పాములా నన్ను చుట్టేసుకొని, "నాకు భయమేస్తున్నదిరా, భాస్కర్. నన్ను గట్టిగా అదిమి పట్టుకోరా—నీకు పుణ్యముంటుంది" అని వెక్కి వెక్కి ఏడుస్తూ మరింతగా కౌగలించుకుంటున్నాడు.

కొంచెం సేపయాకా నేనే—"పిచ్చాడా! కలవరించి ఏడుస్తారురా? లే, లే" అని రావును బలవంతంమీద కూర్చుండబెట్టానే గానీ, నాకు కూడా వాణ్ణి గట్టిగా అల్లుకుపోయి భోరున ఏడ్వాలనిపించింది.

బద్దం భాస్కరరెడ్డి

పదిహేను నిమిషాలు ఓదార్చి చివరికి— "అంత పెద్ద పీడకల ఏమొచ్చిందిరా? ఆ రేఖ ఎవరు?" అని వాడి వీపుమీద చేయి ఉంచాను. మా అమ్మ ఓదార్పు, లాలన జ్ఞాపకం వచ్చాయి అప్పుడు.

భాస్కర్ నా భుజాని కొరిగి దిగాలు పడ్డట్లు నేలను చూస్తూ, కనుగుడ్లనిండా నీళ్ళు నింపుకొని ఒక్కొక్క చుక్కే రాల్చుతూ, ఏమిటో గద్గదకంఠ స్వరంతో చెప్పుకుపోతున్నాడు.

* * * *

"భాస్కర్, నా కథ వినాలని ఉందా? వాస్తవం కల్పనకన్నా దారుణమై, కఠోర సత్యంలా ఉంటుందం టే, నా జీవితమే ఉదాహరణమయి ఉంటుంది. ఈనాటివరకు నా కథ ఈ అంతరాత్మకే తెలుసుగానీ, ఇప్పుడు మరో స్నేహితుడికి కూడా తెలియబోతున్నది.

ప్రేమలో త్యాగంలేక, సంసార జీవితంలో తెగింపులేక, ఆశ్రయించినవారికి తృప్తి నివ్వక, దుర్బల మనస్సుతో, నీరసంతో ఇంకా బతుకుతున్నాను భూమికి భారంగా—అనుమానపు పెను భూతాలను వెంబడించుక. గమ్మత్తు ఏమంటే, ఇలాంటి నన్ను ఒక త్యాగపురుషుడుగా, సంఘ సేవకుడుగా, శీల సంపన్నుడుగా లోకం జమకడుతూంది. అందుకే లోకమంటే కసి. అసలు వారిని గౌరవించడం ఎప్పుడు నేర్చుకుంటుందో ఈ సమాజం?

ఇక విను. నేను, రాజ్యం నిద్రపోతుండగా మధ్య రాత్రి ఎవరో మేము వేసుకొన్న తలుపులు ఒక్క తన్నుతో విరగ్గొట్టి నిప్పుకళ్ళతో నాముందు నించున్నాడు. రాజ్యం మేలుకుంది. గడ్డపారతో అతని తలమీద కొట్టడానికి సిద్ధమవుతుంటే రాజ్యం వద్దని వారించింది. మరింత రోషంతో నా చేతులు జారాయి. అతను చచ్చాడు. రాజ్యం చచ్చింది. ధారలై, వాగులై ఏరులై పారుతున్న ఆ రక్త ప్రవాహంలో రెండు అస్పష్ట శవాకారాలు దొర్లిపోతున్నాయి.

నా కళ్ళు బైర్లుకమ్మి నేల కదిలిపోతున్నది. నదులు ఉప్పొంగాయి. ఎక్కడికో ఆగకుండా పరుగు లంకించుకుని తట్టు తాకి బోర్లా పడిపోయాను. గాయాలుపడ్డ నా శరీరంనుంచి రక్తం అదే పనిగా కారుతున్నది. తీరా చూస్తే, రేఖ నాముందు నిల్చుంది. కాని నేనున్నది రాజ్యం—నా భార్య చేతుల్లో. అదీ కల. తర్వాత విషయం నీకు తెలుసు. ఇది మానసిక జాడ్యం అనిపిస్తుంది కదురా?

నిజంరా, భాస్కర్. ఇలా లెక్కలేనన్నిసార్లు, 'రాజ్యం' అనో, 'రేఖ' అనో కలవరిస్తుంటానట. ఏమిటో అంతు చిక్కని చంచలత్వం. ముందు రాజ్యం గురించి వింటే, రేఖ సంగతి పీ

అర్థం చేసుకుంటావు కొంత అయినా.

నా పెళ్ళికిముందు—'తాతయ్య చావు బ్రతుకుల్లో ఉన్నాడు. నా కళ్యాణం జరిపిస్తారట' అని జాబు వ్రాస్తే, నీవో ప్రత్యుత్తర మిచ్చావు. జ్ఞాపకముందా? 'యువకులు ముందుకు రాకపోవడానికి మన సంఘంలో ఇదొక పెద్ద కారణం. మన శుభకార్యాలు చచ్చిపోయేవారికి స్వర్గద్వారాలు తెరిపిస్తాయా?' అని వ్రాశావు.

ఏది ఏమైనా, విద్యా గంధం అబ్బింది. పట్టణంలో పుట్టింది. ముఖ్యంగా నా కళారాధనను పురిగొల్పే అందం రాజ్యంలో ఉందని పెళ్ళికి ఒప్పుకున్నాను. 'రత్నంలాంటి బిడ్డను మీ పల్లెటూరి వాళ్ళ చేతుల్లో పెడుతున్నాను. ఎలా చూసుకుంటారో, ఏమో?' అన్నాడట మామయ్య తాంబూలాలు ఇచ్చి పుచ్చుకునేముందు.

గ్రామమైతే నేం? వాళ్ళు, చదువుకున్న పన్ను(?)పగా ప్రేమించే భూమిని చూసి మాట ఇచ్చారట. అక్కడే పొరపాటు జరిగింది. భూమి మీద రాజ్యం పుట్టింటి వాళ్ళకు ఉన్న మమకారం తనను అధః పాతాళంలోకి తీసుకెళ్ళిందని వాళ్ళు అనుకొని ఉండరు.

రాజ్యం నా జీవన భాగస్వామిని అయినతర్వాత ఆమెను ఎంతగా ఆరాధించానో ఇప్పుడు చెప్పలేను. తన అపురూప సౌందర్యం నా జన్మ సుకృతంగా భావించాను. పెళ్ళయిన కొత్తలో నా భావాలు, రచనలు నవరసాలు నింపుకొని సుధాధరలై, ఏరులై ప్రవహించాయంటే నమ్ము.

మానవునికి రేపు లేదు. నేడే స్వర్గంగా భావించి అనుభవించాలని ఉమర్ నైపోయాను ఒక కళా పిపాసిగా. ఆమెను భార్యగా కాక, ప్రేయసిగా

## సశేషం

గౌరవించాను.

నూతన దాంపత్యపు మోజులు తీరుతుంటే తెలిసింది గదా—నన్నూ, నా ఆశయాల్నీ అర్థం చేసుకునే బుద్ధిబలం రాజ్యానికి లేదని. రాజ్యం జీవితపు లోతుల్ని గురించి ఆలోచించి నాతో చర్చించదు. నా గీతాలు పాడదు. నన్నొక సామాన్య సంసారిలా, పురుషుడుగా చూసింది గని, కవిగా, కళారాధకుడుగా మాత్రం గౌరవించలేదు.

అందుకు వేరే కారణం ఉంది. సంవత్సరం తిరక్కముందే మా ఇంటిముందు ప్రతి రోజూ ఉదయం అప్పులవాళ్ళు హాజరు. వేలకు వేలు ఋణాలుచేసి మహా వైభవంగా పెళ్ళిళ్ళు చేసుకొని ఆ తరువాత నరకయాతన అనుభవించడం ఈ దేశస్థులు ఇంకా మానుకోవటం లేదు.

నేను నిరుద్యోగంలో ఉన్నాను. పల్లె ఆచారం, ఇంటి వాతావరణం ప్రకారం, మా ఇద్దరు వదినల తోపాటు రాజ్యానికి కూడా కొడవలి, తట్ట చేతి కొచ్చాయి. పెళ్ళికిముందు 'రత్నాల్ని రత్నాలుగా చూసుకొంటాము గానీ మేమంత కష్టపెడతావా' అని మా మామయ్య కిచ్చిన మాటను మా అన్నలు నిలబెట్టుకోలేకపోయారు—చివరికి నేను కూడాను. నాగరక లోకంలోని అందాల మేడలో, పాదాలు మైలబడకుండా, గాలి సోకకుండా, జాబిల్లిగా, కళాకారుని ప్రేయసిలా ఉండవలసినది రాజ్యం. ఇది నా జీవితంలో ముఖ్యమైన కోరిక. దీనికి వ్యతిరేకంగా—వర్షాకాలంలో భూమిలా తడిసి, వేసవిలో ఆకాశంలా ఎండి, చలికాలం గడ్డిపోచలా వణికి—రాజ్యం వ్యవసాయపు పనులు విధిగా నిర్వర్తిస్తుంటే నా కవితా హృదయం చేపపిల్లలా తన్నులాడుకొంది. భూలోకరంభలా ఉండవలసిన రాజ్యం, చాలీ చాలని గుడ్డలతో చౌకబారు కాపు వనిత రూపంలో, తన అందాలను ఆనందాలను లెక్క చేయకుండా నిర్లిప్తంగా ఉండడం చూసి నా గుండె పగిలేట్టు ఆమె ఒడిలోపడి ఏడిచాను. ఈ నిర్భాగ్య జీవితంలో ఆ భగవంతుడు ఎందుకు కళాపిపాస సృష్టించాడో తెలీదు. నాకు సేవ చేయాలని, నాతో హాయిగా గడపాలని, తన అందాన్ని సార్థకం చేసుకోవాలని, కలలను నిజం చేసుకోవాలని రాజ్యానికి ఉంది. కాని, ఏం లాభం? నావంటి అదృష్టహీనుణ్ణి పెళ్ళి చేసుకోకున్నా బాగుండేదేమో? ఆశోపహతురాలు. ఆమెలాగే ఉన్నత కుటుంబాల్లో పుట్టి ఇంగితజ్ఞానంలేని మనుషుల మనశ్శాంతికోసం, లోకంకోసం ఎంతమంది ఆడపడుచులు కోరికలు చంపుకుని నిస్సార జీవితాన్ని గడుపుతున్నారో పట్టణాల్లో ఉంటున్న మీకు తెలియదు.

జీవితంలో దెబ్బతిని చెబుతున్నాను. భారత దేశం కళలకు, కళంకాలకు కూడా పుట్టిల్లు. చరిత్ర పుటలు తిప్పిచూస్తే ఇదే కనిపిస్తుంది. ఏ దేశంలో కళాకారుడు కన్నీళ్ళతో కాలాన్ని గడుపుతాడో అక్కడ శాంతి ఉండదు.

నా కవితా హృదయం మూగపోయింది. నా దుఃఖం మా కుటుంబంలో ఎవరికీ అర్థంకాదు. అందుకోసం ఏడుస్తున్న నన్ను పిచ్చివాడుగా జమకడతారు. మా మామయ్యకు భూమి కావాలి. మా వాళ్ళకు ఎద్దులా తిని మొద్దులా పని చేయడమే కావాలి. నా రాజ్యంలో రాజుతున్న నిప్పు, నా కళోపాసన ఎవరు పట్టించుకుంటారు?

రాజ్యం హృదయం బీటలువారింది. ఆశ శూన్యం. సేవ, ప్రేమ, మమతానురాగాల మాటే లేదు. ఏ క్షణం ఏం చేయబోతుందో ఎవరికీ—తుదకు నాకు కూడా అంతుపట్టదు. అయినా పొలం పనులు చేస్తూనే ఉంది.


మనిషిలో రాక్షసత్వం ఎప్పుడు, ఎందుకు వస్తుందో అర్థమయ్యింది. ఆమెతో నీకు కనీస దాంపత్య సుఖం లేదా అంటే—అన్నం ఆకలికోసం తినడంలేదు. పదిమందిలో ఉన్నప్పుడు విధిగా తినడమే తప్ప—కోరికలు, వాంఛలు లేనివారికి మల్లేనే ఉంది మా దాంపత్య సుఖం.

అప్పట్లో ఉద్యోగాల కోసం వెతుకుతూనే ఉన్నాను. నాకు సిఫారసులు లేవు. మా యింట్లో ఎవరికీ చదువులేదు. అది దొరకడానికి కొన్ని జన్మలు ఎత్తాలేమో? దానితో జీవితం గురించి ఏవో అనుమానాలు, అర్థంలేని ఆలోచనలు, చింతలు. నాలో మౌనం పుట్ట పెట్టుకుంది. నా పెళ్ళిలో 'కన్యాదానం తీసుకున్నాను' అంటూ న్నప్పుడు వణుకుపుట్టి భయం వేసింది. అది ఎందుకో ఇప్పుడు తెలిసింది. రాజ్యాన్ని ఎంతవరకు, భరించానో నీకు తెలిసిందిగదా!

'రత్నంలాంటి బిడ్డను రాళ్ళలో వేయకండి' అని మా మామగారన్న మాటలు మననం చేసుకొని విషాదంలో నవ్వడంతప్ప ఏం చేసేదీ లేదు.

"ఏలా చిత్తీ మీ నాన్నాలు ఎక్కలికి పోయాయి?"
"నీ దగ్గలికే"
"నే వచ్చేప్పలికి ఇంకా లాలేదే?"
"అప్పలికి ఇంకా ఇక్కల్నుంచి బైల్దేల్లేదుగా"

చిత్రం—ఎ. సత్యం (హైదరాబాదు)



రాజ్యంతో ఒక రోజు 'నన్నుగాక ఇంకే విద్యావంతుణ్ణయినా పెళ్ళి చేసుకుంటే సుఖపడే దానివేమో' అన్నాను. నా మాటల్లో పురుషుని అహం లేదుగదా? అది ఏనాడో చచ్చింది. నాలో కొన్నాళ్ళనుంచి వేధిస్తున్న అనుమానం వెలిబుచ్చాను.

విలవిల ఏడుస్తూ అంది: 'దేవుడు నాకు వెలలేని అందం, వయసు ఇచ్చాడుగాని, ఆలోచన ఇవ్వలేదండీ. మీరే అట్లా అంటే నే నెవరికోసం బ్రతుకుతున్నట్టు? ఆ ఉద్యోగ మేదో దొరికే ఎప్పుడే చేదు రుగాని. అంతవరకు నా కళ్ళెదుటే పొలం పని ఎందుకు చేయరు? ఈ కష్టాలను అప్పుడైనా మరిచిపోతానేమో? నా గురించి అంత ఇదిగా ఎందుకు బాధ పడతారు? నావంటి వాళ్ళు ఎంతమంది లేరీ లోకంలో.'

ఆ సానుభూతి వాక్యాలు నాకు తృప్తినీవు. ముందైనా సుఖపడతామేమో నని ఉద్యోగ ప్రయత్నాలు మాత్రం మానుకుంటానని మాట ఇవ్వలేదు. రాజ్యం కన్నీరు కారుతూనే ఉంది. ఆమెను ఓదార్చే ధైర్యం, అర్హత నాకు లేవని ఊరుకున్నాను. ఇట్లా ఎన్నో రాత్రులు మా కన్నీటి వెల్లువలతో తెల్లవారినాయి.

అదృష్టాలను తిట్టుకున్నాం. దేవునిమీద ఆడిపోసుకున్నాం. ఒకరి నొకరం కసురుకున్నాం. అసహ్యించుకున్నాం. అయినా లోకానికి తృప్తిగానే కనబడుతున్నాం. మా జంట బాగా ఉందని కొత్త వాళ్ళతో, పరిచయస్తులతో స్తోత్రం వింటూ ఉన్నాం. అలాంటప్పుడే ఈ బడిపంతులయ్యాను.


ఆవేశంతో కథ చెప్పేశాను గాని ఆ కలవరింతకు మూలం చెప్పనేలేదు. ఇంకెప్పుడైనా మిగతా కథను వినిపిస్తాను. అయినా ముఖాముఖి చెప్పుకోదగింది ఇదేనేమో, భాస్కర్" అంటూ రావు నావేపు చూశాడు.

రావు కన్నీటి చారలతో తడిసిన నా చెక్కిళ్ళ మీద చేయివేసి, "అసలు జీవితం ముందుంది, భాస్కర్. ఈ రావు ఇంతమాత్రానికే చలించే వాడు కాడు. పిచ్చివాడా! నాకు ముందే భయమేసింది—ఏడ్చిపోతావేమోనని. అంత పనీ జేశావు. లే, లే" అంటూ లేచి వాకిట్లోకి వెళ్ళి, సిగరెట్టు ముట్టించి వేగుచుక్కను చూస్తూ నించున్నాడు. ఉన్నట్టుండీ ఎప్పుడు నిద్ర పోయానోగాని. ఉదయం తొమ్మిది గంటలకుగాని మెలకువ రాలేదు.

అప్పటికే రావులేచి పొయ్యిమీద టీకోసం నీళ్ళుపెట్టి మోకాళ్ళమీద కూర్చొని దోసకాయలను చూస్తూ కనిపించాడు.

"ఏరా! దోసకాయ లేమైనా పాఠం చెబుతున్నాయా?" అన్నాను కళ్ళు నలుపుకుంటూ.

"అవునురా బాబూ. మానవుల్ని పోల్చుకోడానికి ఇది మేలురకంపండు. చూడు. పైనఅందం, లోన విషం. అన్నీ ఆ ట్లేగావనుకో. అయినా ఇదంటే నాకు వల్లమాలిన ప్రేమ" అని నవ్వాడు కాగిన టీ నీళ్ళలో పాలు కలుపుతూ.




చిత్రం—ఎం. సాంబు (మద్రాసు-5)

ఇలా జీవితపు లోతుల్ని గురించి రావువల్ల అనేక విషయాలు తెలిసికొని, వారం రోజుల ప్రయాణం రెండు రోజులకే మార్చుకొని, ఒక నాడు మోయలేని బరువు గుండెలో, అతణ్ణి ఊహలకూ, ఆలోచనలకూ ఒంటరిగా వదిలేసి, తిరిగి హైదరాబాదు నగరం చేరుకున్నాను.

• • •

క్రమంగా నేను ఎమ్మెస్సీలో చేరాను. కొన్నాళ్ళ వరకు రావు గురించి ఏమీతెలియదు. నానాటికి పెరిగిపోతున్న స్నేహ బృందంతో వాడి సంగతే మరిచిపోయాను. మునుపటిలాగా పిచ్చి పట్టినట్టు పత్రికలు కొనడం, సాహితీ సమావేశాలకు పోవడం మానేశాను. కారణం ఏమంటే రావు రచనలు ఎందులో కనిపించడంలేదు.

వాడు ఉద్యోగరీత్యా రెండు మూడు గ్రామాలు తిరిగానని మాత్రం వ్రాశాడు. ఉదాత్తమైన వాడి చరిత్ర బ్రతికున్నంతకాలం మరుపురానిది. అనుకోని విధంగా అనాటి పోస్టులో కాగితాల చుట్ట వచ్చింది. అది వాడి మిగిలిన కథ. తన దారిలో తానే విస్ఫురణ్యలు పెరుగుకొని విచారించిన గాథ.

ఆ సుదీర్ఘమైన ఉత్తరం చదివితే, కథా హృదయం ఎంత సున్నితమైనదో కథాకారులకే తెలియాలి. ఊహించటం నేర్చుకొన్నవారికే మానసిక బాధ అనడానికి ఆ ఉత్తరం చాలు. అదే కథాంతం.

"భాస్కర్!

ఈ చిత్తు కాగితాలన్నీ సావధానంగా చదువుతావని ఆశ ఉంది. నాటకంలో పాత్రపోషణ సరిగాలేని వ్యక్తిలా బడిపంతులు ఉద్యోగం వచ్చే వరకు గడిపాను. అనాడు ముఖాముఖి మాట్లాడుకోని విషయం వేరే ఉందన్నాను. అదే ఇది.

మానవుడి ముసలితనంలో కూడ చనిపోయిన అమ్మ జ్ఞాపకం వస్తుంది. ఏడుస్తాడు. మరీ చిన్న విషయం చూడు. తట్టు తాకినప్పుడు ఎంతో బాల్యం గుర్తుకు వస్తుంది.

ఆ రోజు 'రేఖా' అని కదూ కలవరించాను? నా పెళ్ళికిముందు—జీవితం గురించి ఆలోచన నేర్పి, నాలో లీలామాత్రంగాతావు చేసుకొని పోయిన స్త్రీ. ఆమె ఇప్పుడు అందని ఫలం. అయినా రాజ్యం నాది కాకుండా పోతుందనిపించినప్పుడల్లా ఆమె గుర్తుకు వస్తుంది—కష్టాల్లో కరుణామయుడు జ్ఞాపకానికి మిగిలినట్టు.

నేను చేస్తున్నది అన్యాయం, మోసం కావచ్చు. ఒప్పుకుంటాను. కాని లోకానికి ఒక్కటే నా ప్రార్థన. ఏమంటే, స్త్రీ పురుషులు కలిసికొన్నప్పుడు విడిపోకూడదు. విడిపోయినప్పుడు కలవకూడదు. కాని కలియడానికి వీలుగా ఉండి వేరు వేరుగా ఉంటూ, మనసుల్లో ఒకరి గురించి మరొకరు ఊహించుకోకూడదు.

నేను స్కూల్ టీచరునైన తర్వాత రాజ్యం మళ్ళీ మిల్లుచీరెలు కడుతూంది. కులాసాగా ఉంటూ రోజూ స్నానం చేస్తూంది. కొంత పొలం పని మానిపించాను. జడ వేసుకొని స్నో పౌడరూ రాసుకొని నయాపైసంత ఎర్రని కుంకుమబొట్టు పెట్టుకొని నిగనిగలాడే ముఖంతో నేను వస్తున్న రోజు నా రాకకోసం ఎదురుచూస్తూంది—ప్రణయమూర్తిలా, రతీదేవిలా.

ఉద్యోగం కాగానే నా వెంట తీసికెళతానని మాట ఇచ్చాను. అప్పుడు తన జీవన కలశం తృప్తిరసంతో తొణకిసలాడబోతూందని కలలుగని వుంటుంది.

ఆమెకోసం ఏడ్చే కళ్ళు ఎదురు చూస్తున్నాయి. నా ముఖంలోని విషాదపు తెరలు తొలగిపోతున్నాయి. అప్పటి నా హృదయం రాయి కాదు. హాయిగా పరుగులుతీసే పాపాయి లాంటిది.

అనిర్వచనీయ తృప్తికి అదే గమ్యం అనుకున్నాను.

కాని ఒకనాటి సంఘటన నాలో తుఫాను లేపింది. నన్ను మోడుజేసింది. ఒక పెనుభూతాన్ని నామీదికి వదిలింది. గుండెకు సంకెళ్ళు పడ్డాయి అప్పుడే.

నేను వారానికోమారో, నెలపులకో ఇంటికి వస్తూంటాను కాబట్టి, మా ఊరి స్నేహితులతో పొద్దుపోయేవరకు గడిపి, రాత్రి పది గంటలకు బయటి తలుపుంవరకు వచ్చి ఏవో మాటలు విని ఆగిపోయాను.

'అట్లా వదిలేయకూడదు, లక్ష్మి. ఆవేం పాడు తిరుగుళ్ళు? సిగరెట్లు కాల్చుతూ, పేకాట ఆడడమేనా పని? ఇంటి కొచ్చాక నాలుగు చీవాట్లు పెట్టి చీపు రందుకుంటే మళ్ళీ అలా చేయడు.' తెచ్చిపెట్టుకున్న అతని కృత్రిమమైన నవ్వులో రాజ్యం నవ్వుల కిలకిలా రవాలు విని మొట్టమొదటిసారిగా శ్వాస ఆగినంత పనై గుండె కలుక్కుమంది.

అందుకు తోడు, 'ఏమనాలి గంగయ్య బావా? చెబితే వింటేగా, మొండి ఘటమాయె!' అంటూ పరపురుషునిముందు తన విషయం తేలిగ్గా, నిరసనగా మాట్లాడిన భార్యను ఈ దేశంలో ఏ మగవాడు సహించగలడు?

ఇంక వినలేక మెల్లిగా ఇంట్లోకి వెళ్ళాను. అప్పుడే కూర్చోబోతున్నవాడల్లా నా రాకతో తన తప్పిదము తెలిసికొన్నట్లు కంపించిపోయాడు గంగయ్య. రాజ్యం వంటింట్లో కెళ్ళింది. నేనామెను అనుసరించాను. అతని మాటల మైకంలోని గమ్మత్తు తెలిసికోలేక, చెవిటివాళ్ళుగా అక్కడే కూర్చున్నారు మా వదినలు.

గంగయ్య నాదగ్గరే శ్రీకారం పెట్టించుకొని వీధి నాటకాలు చదవ నేర్చుకున్నాడు. మా కుటుంబంలోనివాళ్ళకు అతని ఛలోక్తులంటే ఎంతో ఇష్టం. కాని అవి నిజానికి విషపు మాటలు. అందుకే వాటిమీద నాకు దృష్టిలేదు. రాజ్యానికి కూడా ఉండకూడదని నా అభిలాష.

ఏమీ మాట్లాడకుండా పళ్ళెంలో కూరలు వడ్డిస్తూంటే, 'చీపురుకట్ట లేదా' అన్నాను వ్యంగ్యంగా. 'ఎందుకు' అంది అన్నం పెడుతూ. 'అబ్బే ఏమీ లేదు. ఇళ్ళు ఊడ్చకుండానే అన్నం పెడుతున్నావని' అన్నాను. 'ఇంతకుముందే ఊడ్చావండీ' అంది గోడ కానుకొని నిల్చుంటూ. నేనే పొరపడ్డానేమో అనుకున్నాను.

రాజ్యం పొలం పని చేస్తున్నప్పుడు విస్సాయిత్తే, ఆ మలినరూపం చూడలేక తను చస్తే బాగుండు ననుకొన్నవాణ్ణి, నాలో అనుమానం పొడసూపిన తర్వాత రాజ్యాన్ని కసితీరా చిదగ్గొట్టి స్వయంగా చంపేయాలని విచిత్రమైన బుద్ధి పుట్టింది. నైతికంగా ఆమెలో మార్పు వచ్చినట్లు—నడకలో గాని, మాటలో గాని, వేష భాషల్లోగాని తోస్తే ఆ దినం నా మనస్సు రంపపుకోత అనుభవించేది. వాటినుంచి రాజ్యాన్ని ఒక ప్రత్యేక దృష్టితో చూడడం అలవాటయింది.

## సశేషం

మనస్ఫూర్తిగా ప్రేమించాను గాబట్టి అనుమానించానేమో? రాగవైరాగ్యాలూ, నిర్మల ప్రణయాలూ, అనుమానాలూ వేర్వేరుగా ఉండవు. ఒకదానిలో ఒకటి నిగూఢంగా ఉంటాయి.

భాస్కర్! పురుషుడు లోకోద్ధారకుడుగా, త్యాగిగా, సర్వసంగపరిత్యాగిగా బ్రతికినా అతని జీవితంలో సశేషమై ఉండేది—ఒక్క స్త్రీ అంతర్యం అనిమాత్రం గుర్తుంచుకో. అన్నింటికి మూలమయిన స్త్రీని ఏ దృష్టితో చూడాలో నా కింకా అర్థం కాలేదు.

అనుమానాలు, అపాయులులేక స్త్రీని ఆరాధించినవాడు ధన్యుడు. చంచల స్వభావంతో,

## విన్యాసం

చిత్రం—ప్రేమ్‌చంద్రగోస్వామి (జైపూర్)



అనుమాన శూలాల్ని గుచ్చుకొన్నవాడు అల్పుడు, భీరువు అంటాను.

బంతిపూవన్నా, గౌరీవ్రతమన్నా నాకు ప్రీతి అని ఈ దీపావళి పండక్కు హైదరాబాదు రమ్మని వ్రాశావు కాని, నువ్వు నమ్మినా నమ్మకపోయినా ఇంకో సంఘటన చెప్పక తప్పదు.

ఆ సంవత్సరం మా ఇంట్లో గౌరీవ్రతం బ్రహ్మాండంగా జరిగింది. వచ్చిన బంధువులంతా వెళ్ళిపోయారు. ఆచారం ప్రకారం నోమువెళ్ళిన మూడోనాడు గౌరీదేవిని ప్రక్కకు జరిపారు. పల్లెటూళ్ళలో నోములున్నవాళ్ళు ఆ నోము దారాలను ఎంతో భక్తితో కట్టుకుంటారు.

నాటి సాయంత్రం నా హృదయంలో అగ్గి రగిలింది. ఆలస్యంగా ఇంటి కొచ్చాను. అది మామూలయింది. వస్తానని చెప్పిన రోజుకు ముందో వెనకో ఇంటికి పొద్దుపోయాక రావడం, వచ్చాక పొంచిఉండి వినడం నాకు అలవాటుగా మారింది. నాది కుళ్ళుహృదయం కదూ?

'నే నెన్ని బంతిపూలు తెచ్చానో చూశావుగా? ఈ నోముదండ నువ్వు కడితేనేగాని కట్టుకోను. ఏం మాట్లాడవూ, లక్ష్మి' అని అంటూన్న చిరపరిచయమయిన పురుష కంఠం వినిపించింది.

ఆ మాటలు వింటున్న నా రక్తం వేడెక్కి, ఆవేశం పొంగింది.

'నేను కడుతాను బావా! ఏదీ నా కివ్వవూ!' ఆ ధ్వని మా పెద్దన్నయ్య కూతురుది.

'నాకు ఆమే కట్టాలి. లేకుంటే ఊరుకోను!' ఏదో మారామూ, అధికారమూ పురుష కంఠంలో.

కీలు కీలుకూ కరెంట్ షాక్ తగిలినట్లు కంపించిపోయాను. 'బేబీ' అని గట్టిగా అరిచాను. పాప పరుగెత్తుకొచ్చింది. 'ఏం చిన్నాన్నా' అంటూ.

'మీ చిన్ని ఏం చేస్తూంది?'

'రొట్టెలు.'

'అక్క డెవరున్నారు?'

'ఇద్దరు చిన్నలు, బావా ఉన్నారు.'

'అది సరేగాని వీధి గూట్లో చమురు దీపాలు ఆరిపోయినట్లున్నాయి, చూసిరా' అన్నాను.

అతను బయటి వసారాలో కొచ్చి నించున్నాడు ఎటో చూస్తూ.

'ఏమయ్యా! అల్లుళ్ళకు నోము దండలు అత్తలే కట్టాలా? అంత యిష్టమయితే మేం లేమా?' అన్నాను వెటకారంగా.

అతను ఆ ఊళ్ళోనే ఉంటున్న మా దూరపు బంధువు. ఇరవై రెండు సంవత్సరాల వయస్సు. ఇదివరకు రాజ్యం అందంకోసం ఎంతగా పడి ఏడ్చానో, అంతగా ఆమె కురూపియై పోతే బాగుండు గదా అనుకున్నాను. అడుగడుగునా అనుమానాలే మరి.

ఇంటి ద్వారము రెండు చేతులతో పట్టుకు నిల్చున్న అతడు—'నాకు అట్లాగని తెలియదు. తప్పయింది' అని చరచరా వెళ్ళిపోయాడు. 'మా పిల్లలకోసం తెచ్చాడు పాపం. అనవసరంగా

దేవుడిలాంటి పిల్లాడిమీద అట్లా అపనింద లేస్తారా?' ఇది మా వదినలలోలోని తత్వం. అందుకే వాళ్ళకు ఎలాంటి పట్టింపులు లేవు.

పల్లెటూరి పనులకు జడిసి హృదయం రాయి చేసుకొన్న రాజ్యంలో కరుణలేదు. చలనం లేదు. ఆమెతో నేనుచేసినవాగ్దానాలు విఫలమైనాయి. అప్పయ్యలు వాటాలు పంచుకొన్నారు. నా ఉద్యోగం ఎక్కడో మారుమూల గ్రామంలో. వ్యవసాయం కోసమో, అమ్మా, నాన్నలకోసమో, రాజ్యాన్ని ఆ ఊళ్లోనే ఉంచేయువలసి వచ్చింది.

నేను ఊళ్లో ఉండకపోవడం మూలాన రాజ్యాన్ని రకరకాలుగా ఊహించుకొని వ్యధ పడ్డాను. రేఖతో వివాహం జరిగితే, ఇంత దుర వస్థ నాకు పట్టేది కాదేమోనని రేఖను చూస్తున్నప్పుడల్లా అనిపించేది. అయినా రాజ్యం ముఖ సౌందర్యంలో వేయుచంద్రరేఖలు పొడగట్టుతాయి. అవే నన్ను బంధిస్తాయి. తను చచ్చినా కళేబరాన్ని ఇంట్లో పెట్టుకొని ఏడుస్తూ జీవించా లని ఏది మూలమో, ఏది కాదో ఇరవైయవ శతాబ్దం మనుషులకు అర్థం కావడం కష్టమే అనుకుంటాను.

ఈ పిచ్చి పిచ్చి ఆలోచనలతో, అనుమానాలతో నా భావన, కల్పన, కవిత అంటూ ఉంటాయంటావా? నా కళోపాసనతో ఎవరికేం పట్టింపు? లేదు. నేను బ్రతికిఉండగా రాజ్యం—అంతర్యాలకోసం బాధపడని—సంఘంలో అపకీర్తి పాలుకాగూడదు. అదేనా ఆశయం.

ఇంకా నా కవితా హృదయం పూర్తిగా చావ లేదనడానికి నిదర్శన మేమంటే—ఎప్పుడు వీలు కలిగినా రాజ్యం సన్నిధిలో సర్వం మరిచి ఆమె ఒడిలో, చూపులో ఏవో శ్రుతి కలియని రాగాల కోసం వెతుకుతుండేవాణ్ణి.

స్త్రీ కోపాన్ని, తాపాన్ని భరిస్తాం కాని మౌనాన్ని, అందాన్ని భరించడమనేది మహత్తరమైన విషయం.

రాజ్యం దృష్టిలో—పల్లెపడుచులు స్త్రీలు నేనా? ఆమెనా?


మాటల్లో నన్ను కలిచివేసినవారి ప్రసక్తి తెచ్చి, 'నీవు వాళ్ళతో మాట్లాడకూడదు. లవ్మా, వదినలు ఎవరు పొమ్మన్నా వాళ్ళ ఇండ్లకు వెళ్ళ కూడదు' అంటూ కఠినంగా మందలించాను.

'ఒక్క ఊళ్ళో ఉన్నప్పుడు పోవలసే వస్తుందండీ. అయినా వాళ్ళు మిమ్మల్నేమన్నారని అంత కసి' అంది ముఖం చిట్లించి.

'రాజ్యం! నన్నింకా చిత్రవధ చేయకు. నన్నర్థం చేసుకునే శక్తి నీకులేదు ' నా హృదయం ఆక్రోశించింది.

'నాకు తెలుసండీ. నా శీలాన్ని శంకిస్తున్నారు కదూ? మీరు మాత్రం నా పెళ్ళికిముందు ఎవరినీ ప్రేమించలేదా?' అంది అమాయకంగానో, నన్ను సాధించాలనో.

'అబ్బ! రాజీ! రాజీ! నీకు పిచ్చెక్కుతుంది. ఇంకేం మాట్లాడద్దు. ఎప్పుడూ మౌనంగా ఉండడమే శ్రేయస్కరం' అని రాజ్యం ఒళ్ళో కళ్ళు



పల్లెదృశ్యం

చిత్రం—ఎం. వెంకటపతి (మూలపాడు)

పించేది. ఆ అందం అంత మహత్తు కలది. కొన్నాళ్ళకు రాజ్యానికి నెల తప్పిందని తెలిసినప్పుడు స్త్రీ జీవితంలో అమృతతుల్యమైన పాత్ర తను ధరించబోతుందని, నన్ను తండ్రిగా ఊహించుకొని ఆకాశంలో తేలిపోయాను. పుట్టబోయే పాప ఎర్రగా, బొద్దుగా, పెద్ద పెద్ద కళ్ళతో ఎంత బావుంటాడో! ఆడపాప అయితే అచ్చం తల్లిలాగా, మగపాప అయితే నాలాగా—మరి నల్లగా ఉంటే?—గొంతుకలో వెలక్కాయ పడింది. పాలేర్లు—గంగయ్య, చిత్తారి, మా బంధువులు జ్ఞాపకమొచ్చారు. ఛీ. ఎంత నీచం! విద్యావంతునికి రావలసిన అనుమానాలేనా అంటారు ఎవరైనా వింటే. దేముడా! నాలాంటి అల్పులు ఏ స్త్రీ జీవితంలో కూడా. తటస్థ పడకూడదు. తమను తాము ప్రేమించుకోలేనివాళ్ళు ఎదుటివారిని ఎలా ప్రేమిస్తారు?

. తల్లిలాగే ఎందుకు ఉండగూడదు? దారీ తెన్నూలేని తృప్తి. తృప్తి అసంతృప్తులకు గారు. మరలు. అక్కడి పురుషులు విప్పినప్పుడే తిరిగే తిరగళ్ళు. వాళ్ళకు సరసం, విరసం, వ్యథ, విరహం తెలీదు. అంతా గానుగెద్దులు. సుఖం లేదు, దుఃఖం లేదు. పూటకు బుక్కెడు గంజి, పొలం పని అంటే చాలు. తనలాంటివారికి పల్లెలు పంజరాలు. వాళ్ళు రాగాను రాగాలులేని మూగ మనుషులు. శ్రమిస్తారు. ఫలితా లందనప్పుడు దుఃఖిస్తారు. ఆ బ్రతుకులకు మోక్షం లేదు. క్షామం లేదు.

అందుకేనేమో తన అదృష్టాన్ని తిట్టుకొని 'కర్మ' అంటూ వాపోతుంది.

ఆమె సానుభూతి పొందాలని, నా కళ్ళ ముందే విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్న ఆ మూఢ కర్షకుల మాటేమిటి? తనకా మౌనం ఎందుకు? నా అనుమానాన్ని దూరం చేయడానికి ఆమెకు మార్గమే తోచలేదా?

'ఈ వస్తువు నీది—నీది' అని, తీరా చివరలో 'నీ వెవరు' అనే ధోరణిలో ప్రవర్తిస్తున్నది మూసుకుని నిద్దురపోయాను పసివానిలాగా.

అర్ధరాత్రి దాటాక, 'ఏమండీ! నాకు భయమేస్తోంది. లేవరూ' అంది లేచి కూర్చుంటూ.

'ఏమయ్యింది?' నిద్రాభంగానికి విసుక్కున్నాను.

'మీ రెవరినో కలవరిస్తున్నారండీ.'

'హుం! ఎవరిని?' కసురుకున్నాను, నా కేమీ తెలీదన్నట్టు.

ఈ సమాజం—అతి బలహీనంగా చూస్తూ, శంకలతో కళంకాలు అంటగట్టి, తడిగుడ్డలతో నిలువునా గొంతులు కోసేది స్త్రీల జీవితాలనే గదా! నాకు తెలీకుండానే నిదురలో రేఖను కలవరిస్తాను. రాజ్యం ఎవరితోనైనా నవ్వుతూ మాట్లాడితే సహించలేను. అందమైన ఆడ వాళ్ళను పిచ్చిగా చూస్తాను. కారణం రాజ్యం అందచందాలు నేనే రూపుమాపినానని కదా? నిజానికిది ఆత్మవంచన కాదూ? అల్పుడుగా కృశిస్తూ, రాజ్యంతో కాలం గడుపుతున్నది ఆమె గర్భిణి



పడవలు

కత్తిరింపు చిత్రం—కోరా సీతామహాలక్ష్మి (క్రోసూరు)

కాబట్టి, భారతీయ సంప్రదాయం కాబట్టి.

ఇంత వ్రాసిరేఖ మాట ఏం చేశావంటావు. ఏముంది? మామూలు కథే. నేను ప్రేమించి పెళ్ళి చేసుకుంటా ననడం, ఉభయ కుటుంబాలు ఒప్పుకోకపోవడం, ద్వేషాలు, పగలు, వియోగాలు, వేదనలు—అంతే. ఆమె నన్ను కళోపాసకుడుగా గుర్తించి, కొన్నాళ్ళు ప్రేయసిగా మెలగి, స్మృతి పథంలో నిలిచిపోయింది. సంగీత సాహిత్యాలంటే అభిమానం. బాగా చదువుకుంది. తెగింపు కలది. రాజ్యం చూపిన అశ్రద్ధతో, నిర్లప్తతతో, మౌనంతో నా మనసు కాలిపోయే సమయంలో స్మరణకు మిగిలింది. ఓ పెద్ద ఆఫీసరును పెళ్ళి చేసుకొని ప్రస్తుతం నిజామాబాదులో ఉంటూంది.

సూర్యాస్తమయ సమయంలో మా ఊరి పడమటివీధినుండి బ్రహ్మాండమైన ఊరేగింపొకటి బయలుదేరింది ఒకనాడు. ఎన్నడూ గడపదాటని దొరసానులు, ధనవంతుల బిడ్డలు, అందరూ బయటకొచ్చారు దాన్ని చూడ్డానికి. బాండు, సన్నాయి వాయిద్యాలు ముందు నడుస్తున్నాయి. రాజ్యం, నేనే నాయకీ నాయకులం. మా వెనక గ్రామానికి గ్రామం భారంగా మెల్లగా అడుగులు వేస్తూ నడిచివస్తూంది.

సంధ్యాకాశం కన్నుల పండువగా వింత వింత

## సశేషం

శోభల్ని ఆ పూల రథంమీదికి వెదజల్లుతున్నది. ఆ ఉత్సవం చూడ్డానికా అన్నట్లు వేలాది పక్షి మూకలు రెక్క లల్లార్చుతూ ఏ వెండే కదిలి వస్తున్నాయి.

చావుకూ, కళ్యాణానికీ మనదేశంలో ఒకే రకం పనిముట్లు ఉపయోగించడం విచిత్రం, భాస్కర్. పోతే చావులో ఏడ్పులు, పెళ్ళిలో నవ్వులు—అంతే భేదం.

ఈ ఊరేగింపులో నాయకురాలికి మనసు లేదు. మమతానురాగాలు లేవు. చలనం, జీవం, సుఖం, దుఃఖం ఏదీలేదు. అర్థమయ్యింది గదూ? దీనికి గమ్యం పెండ్లి పందిరిగాదు — శ్మశాన వాటిక.

రాజ్యం ప్రసవించాక, పాపాయి నాలాగో, రాజ్యంలాగో ఉంటే ఈ మలిన హృదయాన్ని, భావాల్ని, కడిగివేసి సరికొత్త జీవితం ఆరంభిద్దా మనుకున్నాను. రాజ్యం ఒకరికి తల్లైతే నేను తండ్రినై గతానికి చితి పేరుద్దా మనుకున్నాను. కాని—ఏం చెప్పను? నా చేతులమీదుగా రాజ్యం మృత కళేబరానికి బండెడు కట్టెలతో స్వయంగా నిప్పంటించవలసిన పరిస్థితి వచ్చింది.

'దాని పాపాన అదిపోయింది. వయసుంది. పెళ్ళి చేసుకోవలసినవాడివి' అని నన్ను కర్మ చేయ వద్దన్నారు పెద్దమనుషులు. కాని మనసుండాలి గదా? రాజ్యాన్ని శారీరకంగా, మానసికంగా బాధ పెట్టి మిగుల్చుకున్న తపన ఈ జీవితాంతం వరకు సరిపోదా?

మా యింటి వాకిట్లో రాజ్యం పాడెఎత్తుతూ 'గోవిందా!' అన్నప్పుడు కావలసినవాళ్ళు గొల్లు మన్నారు. నా కళ్ళనుంచి ఒక్క కన్నీటి చుక్క కూడా జారలేదు. కళకోసం ఏడ్వనా? కాంత కోసం ఏడ్వనా?

రాజ్యం ప్రసవించక ముందే నాశంకను తీర్చి, రాజ్యానికి కళంకం దూరం చేయడానికి వస్తున్న దనుకున్న బిడ్డ కడుపులోనే చనిపోయిందట. నా అనుమానమే నాకు మిగిలింది. శరీరం నిండా విషమెక్కి రాజ్యం కూడా 'నువ్వు బ్రతకవలసిన వాడ వ'న్నట్టు నా జీవిత పథంనుండి తారలా రాలిపోయింది. ఈ దినమే ప్రపంచంలోని శాంతి నిలయాలను వెతుక్కుంటూ బయల్దేరాలను కున్నాను.

ఏది సశేషం? కన్నీరా? నా మనస్సులోని కళం కమా? రాజ్యంమీది శంకనా? నా ఒంటరి బ్రతుకా? ఇదే మిగిలిన కథ.''

★